విషయము నెం. : 124 ఆర్.సి.నెం.684/81/డి1

విషయము:- ఎం.వి.పాలెం లేఔట్‌లో కాన్సరు ఆసుపత్రి నిర్మాణమునకు స్థలం కేటాయింపు - రాయితీ ఇచ్చుట గురించి.

..

అజెండా నోటు:

ఎం.వి.పి.కోలనీలో 4,431 చ.గ. స్థలము కాన్సరు ఆసుపత్రి నిర్మాణమునకై ప్రవాస భారతీయుడైన శ్రీ రొక్కం గోపాలకృష్ణ గార్కి త: కార్యాలయపు కార్యావర్తనము తే.1-4-86దీ న కేటాయింపు జరిగినది. సదరు స్థలము గజం రూ.200/- చొప్పున పై విస్తీర్ణము నకు రూ.8,86,200/- అయివున్నది. సదరు పైకమును రెండు దఫాలుగా చెల్లించుటకు నిర్ణయం. మొదటి దఫా చెల్లించవలసిన సగభాగము విదేశీ ద్రవ్యములో తే.30-6-86దీ న, మిగిలిన సగభాగము తే.30-9-86దీ నాటికి చెల్లించ వలసి యున్నది.

నగరాభివృద్ధి సంస్థ కేటాయింపుల నిబంధనల ప్రకారం సదరు నర్సింగ్ హోమ్ రెండు సంవత్సరములలో గాని, లేదా నగరాభివృద్ధి సంస్థ మంజూరు చేసిన కాలపరిమితిలో గాని నిర్మించ వలసి యున్నది. సదరు నర్సింగు హోమ్ నిర్మాణము ఒక సంవత్సర కాలములో మొదలు పెట్టిన యెడల స్థలము యొక్క ఖరీదు పైన 10 శాతం తిరిగి యిచ్చుటకు నిర్ణయము గైకొనబడినది.

పై స్థలము కేటాయింపుదారునికి మే నెల 1986 లో స్వాధీనము చేయబడినది. నగర పాలక సంస్థ వారిచే సదరు బిల్డింగు ప్లానులు తే.5-9-86దీ న ఆమోదించబడినవి. కేటాయింపుదారుడు చెల్లించ వలసిన పైకములో కొద్ది భాగము విదేశీ ద్రవ్యములో చెల్లించి యున్నారు. మిగతా భాగం విదేశీ ద్రవ్యములో చెల్లించలేనందున, ప్రభుత్వము వారికి స్వదేశీ ద్రవ్యములో చెల్లించుటకు తగు ఆమోదము కోరడమైనది. ప్రభుత్వము తమ జి.ఓ.నెం.899, ఎం.ఎ.,తే.29-10-87దీ ద్వారా తమ ఆమోదము తెల్పియున్నారు. స్థలము ఖరీదు పూర్తిగా స్వదేశీ ద్రవ్యములో కట్టిన తర్వాత తే.1-3-88దీ న ఆ స్థలమును డాకుమెంటు నెం.1404/88, తే.1-3-88దీ న రిజిష్ట్రేషన్ గావింప బడినది. ఒక సంవత్సర కాలములో నిర్మాణము మొదలు పెట్టినచో స్థలము ఖరీదులో 10 శాతం తిరిగి ఇచ్చు షరతును స్థలము కేటాయించిన ఒక సంవత్సరము 11 నెలలు తర్వాత రిజిష్ట్రేషన్ గావింపబడిన దస్తావేజులో పొందు పరచబడినది.

శ్రీ గోపాలకృష్ణగారు తమ లేఖ తే.17-2-89దీ ద్వారా ఆసుపత్రి నిర్మాణము పూర్తిచేసినామని, అది పనిచేస్తున్నదని మరియు కాన్సరు రోగులను పరీక్షించుటకు బాబా ఆటోమిక్ రీసెర్చి సెంటరు వారి ఆమోదము కూడా తీసుకున్నామని తెలియపరుస్తూ, తమకు రావలసిన రాయితీ ఇప్పించవలసినదిగా కోరినారు. రాయితీ ఇచ్చుటకు సంవత్సరకాలమును ఏ తేదీ నుండి అను విషయములో సందేహము వచ్చుటచే సదరు ఫైలును ఉడా స్టాండింగు కౌన్సిలు శ్రీ ఎల్. జగన్నాథం గార్లకు పంపించడమైనది. శ్రీ ఎల్. జగన్నాథంగారు తమ లీగల్ ఓపీనియన్‌లో కేటాయింపుల నిబంధనల ప్రకారం కేటాయింపుదారుడు నిబంధనలను అతిక్రమించుట వలన రాయితీ ఇవ్వవలసిన అవసరము లేదని తెలియపరిచినారు.

213
~~215~~

:: 2 ::

సదరు ఫైలును క్షుణ్ణముగా పరిశీలించినమీదట కేటాయింపుదారు స్థలముపై కట్టడం సంవత్సరకాలములో చేపట్టియున్న యెడల రాయితీ తప్పనిసరిగా ఇవ్వవలసి యున్నది. కానీ కాల నిర్ణయం అనగా సంవత్సర కాలమును ఏ తేదీ నుంచి నిర్ణయించవలసినదీ కార్యవర్తనములో గాని, రిజిష్టర్ కాబడిన దస్తావేజులో గాని చెప్పబడలేదు. నగరాభివృద్ధి సంస్థలో జరుగుచున్న పద్ధతి ప్రకారము, స్థలము ఖరీదు పూర్తిగా కట్టిన తర్వాతనే రిజిష్ట్రేషన్ చేయబడుచున్నది. ఒక సంవత్సర కాలములో నిర్మాణము పని ప్రారంభించినచో రాయితీ ఇచ్చుటకు షరతు దస్తావేజులో పొందుపర్చబడినది కావున దస్తావేజు రిజిష్ట్రేషన్ అయిన తేదీ నుంచి ఒక సంవత్సరకాలమును లెక్కించ వలసియున్నది. కేటాయింపుదారు తమ నిర్మాణము పూర్తి అయినదని రిజిష్ట్రేషన్ తేదీ నుండి ఒక సంవత్సరము పూర్తికాకుండగనే తమలేఖ తే.17-2-89దీ ద్వారా తెలియపర్చినారు. కావున షరతు ప్రకారం స్థలము ఖరీదు పైన 10 శాతం రాయితీ ఇచ్చుటకు నిర్ణయించబడినది.

కావున సదరు విషయమును నగరాభివృద్ధి సంస్థ ముందు 10 శాతం రాయితీ ఇచ్చుటకు నిర్ణయము గైకొనుటకై సమర్పించబడినది. రాయితీ ఇవ్వవలసిన నగదు రూ.88,620/- మాత్రం.

10 (పది) శాతం రాయితీ ఇచ్చుటకు ఆమోదించబడినది